# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 18 మార్చి 2025 | ■ 12 పేజీలు


## జైనథ్ మార్కెట్‌లో గందరగోళం

■ మధ్యాహ్నం వరకు నిలిచిన శనగ కొనుగోళ్లు
■ హామాలీల ఆందోళన

10





# ఏఐ పాఠం.. స్వీయ అభ్యసనం

■ విద్యార్థుల్లో స్థాయి పెంపునకు దోహం
■ బోధన అభ్యసనలో నూతన సాంకేతికత
■ పెద్దన్న పాత్ర షోంచనున్న ఏఐ
■ మానసిక ఎదుగుదల, చదువు పట్ల ఆసక్తికి ఆస్కారం..
■ అందుకు నిదర్శనమే కృత్రిమ మేధతో కూడిన పాఠాలు
■ ప్రభుత్వ నిర్ణయంతో సర్వత్రా హర్షం..
■ ఉమ్మడి జిల్లాలో మరిన్ని పాఠశాలల ఆసక్తి
■ ప్రగతిపై ప్రతీ వారం ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ
■ జైనథ్ మండలం పిప్పవాడ పాఠశాలలో ఏఐ విద్యా బోధనను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా..

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్

4

బోధన, అభ్యసనలో నూతన సాంకేతికత.. పెద్దన్న పాత్ర పోషించనుంది. అందుకు నిదర్శనమే ఏఐ (కృత్రిమ మేధ)తో కూడిన పాఠాలు. జిల్లాలోని ఎంపిక చేసిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో వెనుకబడిన (సీ-గ్రేడ్) విద్యార్థులు ఆసక్తిగా చదువును కొనసాగించేందుకు దోహదం చేయనుంది. ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ) అమలులో ఇది కీలక పరిణామంగా మారింది. ఈ క్రమంలోనే ప్రాథమిక అంశాల్లో వెనుకబడిన విద్యార్థులకు గట్టి పునాది వేసేందుకు విద్యాశాఖ దృష్టి సారించింది. ఏక్ స్టెప్ ఫౌండేషన్ సాంకేతిక సహకారంతో సమగ్ర శిక్షా రాష్ట్రంలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో ఏఐ పాఠాలు అమలు చేస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా శనివారం అమలుకు శ్రీకారం చుట్టారు. ఏఐ టూల్స్ వినియోగించనుండగా వెబ్ లింకుతో కూడిన అప్లికేషన్స్ విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపర్చనున్నాయి. సోమవారం జైనథ్ మండలం పిప్పర్‌వాడ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా విద్యా బోధనను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు.

5



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

■ రోగులకు సకాలంలో పౌష్టికాహారం అందిచాలి
■ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి
■ ప్రజల సౌకర్యార్థం నూతన ఆస్పత్రి భవన నిర్మాణం
■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి సందర్శించి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్ఎంఓలతో కలిసి ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ, సాధారణ, డయాలసిస్ వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజస్టర్లు, హాజరు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు.

12



## సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

■ ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా ■ వేసవిలో నష్టాల నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా

సమ్మర్ యాక్షన్‌ప్లాన్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయా శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి వడగాల్పుల వల్ల వచ్చే నష్టాల నియం త్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, రోజురోజుకి భానుడి ప్రతాపం పెరుగుతున్న సంద ర్భంగా మానవ, మూగ జీవాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు.

## నీచ రాజకీయాలకు.. కేరాఫ్ ఎమ్మెల్యే

3లో

■ మంత్రిగా రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేశా..
■ ఆదిలాబాద్ ఎమ్మెల్యే నీచ రాజకీయాలు ప్రజలందరికీ తెలుసు
■ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌పై మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజం




## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించాలి

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
■ ప్రతీ సోమవారం ఉ॥ నుంచి సా॥వరకు గ్రీవెన్స్ డే
■ ఫిర్యాదులపై వెంటనే సంబంధిత ఎస్ఐలకు ఫోన్ ద్వారా పరిష్కరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశం

ప్రజలు సమస్యలపై జిల్లా ఎస్పీని ప్రతీ సోమవారం పోలీసు కార్యాలయంలో సంప్రదించవచ్చని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రతీ సోమవారం ప్రజల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసు కార్యాలయంలో అందుబాటులో అందుబాటులో ఉంటామన్నారు.

6



## ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకలిగిస్తే కఠిన చర్యలు

■ ఎండలతో జాగ్రత్త
■ నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



వివరాలు 12లో



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను
# పరిశీలించి చర్యలు తీసుకోవాలి

**అర్జీదారులను పదే పదే తిప్పవద్దు - ప్రజావాణిలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 82 మందితో, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ, బీసీ అభివృద్ధి శాఖ, బ్యాంకింగ్ తదితర శాఖలకు చెందిన అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. వేసవికాలం పూర్తి అయ్యే వరకు తాగు నీరు, విద్యుత్ సరఫరాపై మండలాలోని గ్రామాలవారీగా మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలన్నారు. వేసవిలో విద్యుత్ సరఫరా పీక్ లో ఉన్నందున విద్యుత్ సరఫరా పరిస్థితిని,త్రాగు నీరు సరఫరాలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆయా గ్రామాల్లో,పట్టణాల్లో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎండల తీవ్రతతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని,వడ దెబ్బ బారిన పడకుండా అధికారులు అవగాహన కలిగించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి తాగునీరు, విద్యుత్, వేసవి ఉష్ణోగ్రతలపై సమీక్షించాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి 82 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వాటిలో విద్యా, వైద్యం, మిషన్ భగీరథ నీటి సమస్యలు, ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే, గ్రామ పంచాయతి, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని, ప్రజావాణి ద్వారా వచ్చిన అర్జీలను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ శ్యామలాదేవి, రెవెన్యు డివిజనల్ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో
# రిలే నిరాహార దీక్ష



**బెల్లంపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంద కృష్ణ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్ష సోమవారం చేపట్టడం జరిగింది. బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు రామగిరి మహేష్ ఆధ్వర్యంలో చేపట్టగా ఈ దీక్ష శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు.

# డీఎంగా బాధ్యతలు స్వీకరణ

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ టీజీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్గా కె.వి రాజశేఖర్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. హెచ్సీయు డిపోలో మెకానికల్ ఫోర్ మెన్ గా పని చేస్తూ ప్రమోషన్పై ఆసిఫాబాద్ డీఎంగా ఇక్కడకు వచ్చారు. గతంలో పని చేసిన విశ్వనాథ్ బదిలీపై బోధన్ డిపోకు వెళ్లగా ఆయన స్థానంలో రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఆసిఫాబాద్ డిపో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



# రాగి కుంట నుండి కొత్తపేటవరకు రోడ్డు నిర్మించాలి



**జన్నారం, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రాగికుంట నుండి కోత్తపేట వరకు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో వర్షాకాలంలో స్కూల్ పిల్లలు ప్రయాణికులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ రోడ్డును నిర్మించాలని సిపిఐఎం మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు లింగన్న అన్నారు. మంగళవారం ఆ గ్రామంలో సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రజలు సర్వే బృందానికి పలు సమస్యలను తెలియజేశారన్నారు. ఆ గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా నెలకు ఉందన్నారు తాగునీటి సమస్యలను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. గ్రామంలో చదువుకోడానికి స్కూల్ కూడా లేదని స్కూల్ భవనం నిర్మించాలన్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతీ పేదవానికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు లేకుంటే సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంబటి లక్ష్మణ్, శాఖ కార్యదర్శి డి. రాజన్న ,అన్ని బాయ్,గౌరి బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# పొన్కల్ దిన, వారసంతాల వేలంపాట వాయిదా



**జన్నారం, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పోనకల్ గ్రామపంచాయతీ లో సోమవారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఈవో పి ఆర్ డి జలంధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన దిన, వార సంత వేలం పాఠాలు వాయిదా వేసినట్లు పొనకల్ పంచాయితీ ఈవో రాహుల్ తెలిపారు. ఈ వేలం పాటలో దినా సంత కోసం 24 మంది సభ్యులు దరఖాస్తు చేసుకోగా, వారసంత కోసం 45 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.. వారికి వేలంపాట నిర్వహించామన్నారు. కానీ, ఈ వేలంలో సరియైన వేలం పాట మొత్తం రానందున తిరిగి వేలం పాట తేదీ 20.03.2025 గురువారం నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు డిపాజిట్ లు తీసుకోవడం మరియు 10 గంటల నుండి వేలం పాట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పాటలో అధిక సంఖ్యలో పాల్గొని వేలంపాటన విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

# సేవా గుణాన్ని అలవర్చుకోవాలి



**మామడ, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం అన్నారు. మామడ మండలం కమల్ కోట్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విజయ్ కుమార్ రెడ్డి, నరేష్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత మరొకరికి సహాయం అందించాలని కోరారు.

# మొక్క జొన్న పంట దగ్ధం

**కుభీర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఫార్డి (బి) గ్రామానికి చెందిన సాకాలి దేవీలాల్ అనే రైతుకు చెందిన మొక్క జొన్న సోమవారం దగ్ధం అయింది. రైతు తెలపిన వివరాల ప్రకారం తనకున్న వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 288/5 లో ఒక్క ఎకరం 27గుంటల భూమిలో మొక్క జొన్న పంటను సాగుచేశారు. దీంతో మూడు నెలల నుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చి మొక్క జొన్న పంట పండించారు. దీంతో చివరి దశ కు వచ్చిన తరవాత కూలీలతో మొక్క జొన్న పంటను కోత కోసి కుప్పలు వేయగా ఆదివారం సాయంత్రం తన వ్యవసాయ క్షేత్రం పక్కన విద్యుత్ ట్రాన్సపారు ఉంది దింతో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా షార్ట్సర్క్యూట్ జరగడంతో మొక్క జొన్న పంట కాలి బూడిద అయిపోయింది. రైతు పంట క్షేత్రానికి వెళ్లి చూసే సరికి రైతు నోటి నుంచి మాట రాకుండా పోయింది కంటి తడి పెట్టారు. వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా పంట క్షేత్రాన్ని పరిశీలించి నష్ట పోయిన రైతుకు నష్ట పరిహారం అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి నరేష్, విద్యుత్ శాఖ అధికారులు రైతు ఉన్నారు.



# విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే విజయం తథ్యం

**ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్త రంజన్**



**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
పదో తరగతి విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తే విజయం సాధ్యమని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్త రంజన్ అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం వాంకిడి మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఏఎస్పీ మాట్లాడుతూ కృషి, తపన, పట్టుదల, సమయపాలన విజయానికి ముఖ్యసూత్రాలని వెల్లడించారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఆ పట్టుదలతో ఇప్పుడు ఆసిఫాబాద్ జిల్లాకు ఏఎస్పీగా పని చేస్తున్నానని అన్నారు. దీనంటికి చదువే ప్రధాన కారణమని వివరించారు. చదువు జ్ఞానాన్ని పెంచుతుందన్నారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు గొప్ప లక్ష్య సాధనకై ఆలోచన చేయాలన్నారు. లక్ష్యం సాధించడానికి ఒత్తిడిని అధిగమించి ముందుకు వెళ్లాలని సూచించారు. తన మీద తనకు నమ్మకం ఏర్పడ్డప్పుడే అనుకున్నది సాధించగలుగుతారని అన్నారు. విద్యార్థులు ఎటువంటి భయం, ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులు ఆట పా టలతో అలరించారు. సుమారు 398 మందికి పరీక్ష సామగ్రి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్, పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయులు నటరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

### విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల, జైపూర్ ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గం॥ల నుండి మధ్యాహ్నం 12.50 గం॥ల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గం॥ల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గం॥ల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21న ఫస్ట్ లాంగ్వేజ్, ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్-1, పార్ట్-2, 22న సెకండ్ లాంగ్వేజ్, 24న థర్డ్ లాంగ్వేజ్, 26న మాథమెటిక్స్, 28న సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్, 29న సైన్స్ పార్ట్-2 బయోలాజికల్ సైన్స్, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్, 3న ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1 (సాన్ట్ అండ్ అరబిక్), ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ), 4న ఓ.ఎస్.ఎస్సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2 (సాన్ట్ అండ్ అరబిక్) పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 49 మంది ముఖ్య పర్యవేక్షకులు, 49 మంది శాఖ అధికారులు, 4 సి సెంటర్ కస్టోడియన్లు, 461 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని తెలిపారు. 9 వేల 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, విద్యార్థులు పరీక్షా సమయానికి కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో త్రాగు నీరు, పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 5 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్నా, జవాబు పత్రాల తరలింపు సమయంలో ఒక ఎస్.ఐ., ఒక కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండాలని, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్, ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ నియామకాలు

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

'అగ్నిపథ్' స్కీం క్రింద అగ్ని వీర్ రిక్రూట్మెంట్ 2025-26 కొరకు తెలంగాణలోని 33 జిల్లాల నుండి అవివాహిత పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ www.joinindianarmy.nic.in అధికారిక వెబ్ సైట్‌లో ప్రారంభమైంది. అగ్ని వీర్ లోని వివిధ కేటగిరీల కింద నియామకాలు జరుగుతాయి. ఈ నియామక ప్రక్రియకు మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుతుంది. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ లేదా స్టోర్ కీపర్, అగ్నివీర్ ట్రేడ్స్ మెన్, వంటి వివిధ కేటగిరీలలో నియామకాలు జరుగుతాయి. అగ్నివీర్ జనరల్ డ్యూటీకి పదవ తరగతి లో 45 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు అర్హులు. అగ్నివీర్ టెక్నికల్ కేటగిరికి ఇంటర్మీడియట్ లో ఎంపీసీ విభాగంలో 50 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు అర్హులు. అగ్నివీర్ క్లర్క్ కేటగిరి కింద ఇంటర్లో ఏదైనా గ్రూపు నుండి 60 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు అర్హులు. అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ కింద 60 శాతం మార్కులతో పదవ తరగతి పాసైన విద్యార్థులు అర్హులు. అగ్ని వీర్ రిక్రూట్మెంట్లో పాల్గొనే విద్యార్థుల వయస్సు 17 1/2 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వరకు ఉండాలి. ఈ నియామక ప్రక్రియ రెండు ఫేజ్ లలో ఉంటుంది. మొదటి ఫేజ్ లో కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ 200 మార్కులకు ఉంటుంది. రెండవ ఫేజ్‌లో రిక్రూట్మెంట్ ర్యాలీ ఉంటుంది. ర్యాలీలో రన్నింగ్, శారీరక పరీక్షలు నిర్వహించబ డుతాయి. దరఖాస్తు చేసుకోవడానికి 250 రూపాయల రుసుము ఉంటుంది. ఈ పరీక్ష జూన్‌లో నిర్వహించబడుతుంది.

## మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేశా

# నీచ రాజకీయాలకు కేరాఫ్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

గత మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేశానే తప్పా నీచ రాజకీయాలకు ఎప్పుడు పాల్పడలేదని, కానీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే నీచ రాజకీయాలు ప్రజలందరికీ తెలుసని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సీసీఐ,ఎయిర్ పోర్ట్ ఏర్పాటు విషయంలో తనపై చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ ఎమ్మెల్యే తీరుపై ఫైర్ అయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఉండి పాయల శంకర్, సుహాసిని రెడ్డిలు రైతులను రెచ్చగొడుతూ నీచ రాజకీయాలు చేశారని సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మండిపడ్డారు. పార్లమెంటు సమావేశాల్లో సీసీఐ పరిశ్రమ తుక్కు మాత్రమే విక్రయిస్తున్నామని, పరిశ్రమను కాదని ఆ శాఖకు చెందిన కేంద్ర మంత్రితో ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జోగు

మాజీ మంత్రి జోగు రామన్న




రామన్న అబద్ధాలు ఆడకుండా నాలుగు సార్లు గెలిచారని పేర్కొన్నారు. గతంలో ఎంపీ నగేష్, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిలతో కలిసి బిజెపి కేంద్ర మంత్రులు హంస రాజ్ గంగారం, అనంత్ గీతేలను కలిసి సీసీఐ పునఃప్రారంభం దిశగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ మార్చి 7న టెండర్లను అఖిలపక్ష సమావేశాలతో నిలదీసి టెండర్లను ఆపడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే రేణుక సిమెంట్ పరిశ్రమ భూ నిర్వాసితులకు అప్పట్లో 30 నుంచి 40 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసిన అప్పటి బిజెపి జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ నేడు ఎమ్మెల్యేగా గెలిచి భూ నిర్వాసితులకు 30 నుంచి 40 లక్షలు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇకనైనా బీజేపీ నాయకులు నీచ రాజకీయాలు మానుకోవాలని, నోటి ఇష్టవచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాగా బీజేపీ పార్టీ గుర్తింపు ఉండదని భావించి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఆయన కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో నాయకులు ఇజ్జగిరి నారాయణ, కుమ్రా రాజు, కొండ గణేష్, కోవా రవి, నల్ల మహేందర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

**కుభీర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతన్న ఉదయం పూట సాగునీరు పెట్టేందుకు చేనుకు వెళ్లాడు. అదే చివరిది అవుతుందని అనుకోలేదు. కుబీర్ మండలం లోని సిరిపెల్లి (హెచ్) గ్రామంలో సోమవారం పబ్బు గణేష్ అనే విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం మొక్కజొన్న పంటకు నీరు పెట్టేందుకు వెళ్ళాడు. మధ్యాహ్నం సమయం దాటినా ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి గమనించారు. బోరు మోటర్ ఆన్ చేసే క్రమంలో ప్ర మాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైనాడు. అక్కడే పడి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని కుమారుడు సంజయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.







# కరేగాం ఉచిత పశువైద్య శిబిరం

### బైంసా వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలం కరేగాం గ్రామంలో బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పశువులకు నట్టల నివారణ, వ్యాధి నిరోధక టీకాలు, గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, ఉచిత మందుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బైంసా వ్యవసాయ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామనాథ్ నాయక్, ఎన్ఎస్‌యూఐ ముథోల్ మండల అధ్యక్షులు శశి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ, "పాడి రైతులకు సబ్సిడీ ద్వారా పశువులు సరఫరా చేయాలని, జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క ద్వారా ఈ అంశంపై కృషి జరుగుతుందని" అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు ఎండాకాలంలో పాడి రైతులకు పశుదాన సరఫరా చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులు ఆదాయం పొందుతారని అన్నారు. వ్యవసాయంలో ఒప్పుడు అత్యంత కీలక పాత్ర పోషించిన పశు సంపద యంత్రీకరణతో అంతరించిపోతున్న తరుణంలో పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతుల ఉందని ఆయన అన్నారు. వ్యవసాయంలో నేటికీ పశువులు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ శిబిరంలో పశువులను వైద్యం చేస్తూ మందులు



ఉచితంగా అందజేశారు. ఈ పశు వైద్య శిబిరానికి పాడి రైతుల నుంచి ప్రత్యేక స్పందన లభించినట్లు డాక్టర్ రవీందర్ మరియు శేఖర్ తెలిపారు. ప్రతీ రైతు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్ర మోహన్ రెడ్డి, గంగారెడ్డి, నర్సారెడ్డి డిసిఎంఎస్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ ఉద్యోగిపై దాడి చేసిన వారిని

## కఠినంగా శిక్షించాలి

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో రెవెన్యూ ఉద్యోగ సమాచారం పై భౌతిక దాడిని ఖండిస్తూ సోమవారం సాయంత్రం టీజీ ఆర్ఎస్ఎ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. విధి నిర్వహణలో ఉన్న అబ్దుల్ వకీల్ ఆటంకం కల్పించిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు బాబురావు పుప్పు, నాంపల్లి శ్రీనివాస్, వెంకటరమణ, కృష్ణ గౌడ్, భూక్య మోహన్ ఉన్నారు.

ఎంఈఓగా బాధ్యతలు

## స్వీకరించిన సాయన్న



**సర్నాపూర్ (జి), మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా సర్నాపూర్ (జి) మండల నూతన ఎంఈఓగా సాయన్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు వీరు నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. నూతన ఎంఈఓను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

ఈడిఐఐ ఆధ్వర్యంలో నగల తయారీపై

## అభ్యర్థులకు సర్టిఫికెట్ల అందజేత



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఈడిఐఐ, యాక్సెంచర్ ఆధ్వర్యంలో 26 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా అభ్యర్థులకు సర్టిఫికెట్లను ఐకెపి మెప్మా పీడీ సుభాష్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. మంచి వ్యాపారవేత్తలుగా ఎదగాలని తమ కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ సంధ్య, మాస్టర్ ట్రైనర్ అలేఖ్య, మహిళలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిటీ ఎన్నిక

**కెరమెరి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

మానవ హక్కుల జిల్లా కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్న ట్లు ఎన్ఆర్సీపీ చైర్మన్ రాథోడ్ రమేశ్ తెలిపారు. జిల్లా వైస్ చైర్మన్లుగా రాథోడ్ గోపాల్, పెందోర్ శ్రీనివాస్, భీగల్ అడ్వైజర్గా జాదవ్ ఆకాశ్, జనరల్ సెక్రెటరీగా అలుగొట్టు నవీన్ కుమార్, మండల వైస్ చైర్మన్ రాథోడ్ అర్జున్ ఎన్నికయ్యారు. ఈ మేరకు వారికి నియామకపత్రాలు అందజేశారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# అధికారులు చర్యలు తీసుకోవాలి



సంబంధిత అధికారులకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం



**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం గుత్తదార్ పల్లి గ్రామస్తులు తమ గ్రామంలోని ఇండ్లు శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు క్రింద కోల్పోయామని, నష్టపరిహారం రావలసినవారికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన పూజారి బక్కమ్మ తన భర్త పేరిట ఉన్న ఇంటిని ఆయన మరణానంతరం తన పెద్ద కుమారుడు తమకు ఎలాంటి సమాచారం లేకుండా తన పేరిట మార్చుకున్నాడని, ఇట్టి మార్పును రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం చింతపూడి లింగాల గ్రామస్తులు తమ గ్రామంలో గుడుంబా, బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామ యువత పెడదారి పడుతున్నారని, ఈ విషయంపై విచారించి గుడుంబా, మద్యం విక్రయాలను నియంత్రించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన భోజనపు సురేందర్ నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ గతంలో దరఖాస్తు చేసుకున్నానని, అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మహమ్మద్ ఆసిఫ్ పాషా తాను పుట్టుకతో నిరుపేద దివ్యాంగుడిని అని, ఎస్.ఎస్.సి. పూర్తి చేశానని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో హైదరాబాద్ జి.హెచ్.ఎం.సి. కార్మికులకు అందిస్తున్న వేతనాలను జి. ఓ. ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు అందించాలని కోరారు. లక్షెట్టిపేట మండలం తలమల గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ వ్యవసాయ భూములలో బోరు బావి ఏర్పాటు చేయాలని, బోర్ డ్రిల్లింగ్ అయిన రైతుల సంబంధిత భూములలో మోటార్లు బిగించి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండల అభివృద్ధి కమిటీ ప్రతినిధులు జన్నారం మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం 30 పడకల సామాజిక ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సురేష్ కుమార్ తాను కుటుంబ సర్వే దరఖాస్తుల డాటా ఎంట్రీ పని చేశానని, సంబంధిత డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



# ఏఐతో అభ్యసన సామర్థ్యాల పెంపు







- విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జైనథ్ మండలం పిప్పర్‌వాడ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా విద్యా బోధనను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) పరిజ్ఞానంతో విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడనున్నాయని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భోరజ్ మండలంలోని పిప్పర్వాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏఐ విద్యాబోధన కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. అనంతరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ కార్నర్‌ను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు విజయోత్సవ లేఖలతో పాటు హాల్టికెట్లు అందజేసి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 8 స్కూల్స్‌ను ఎంపిక చేయడం జరిగిందని, దేవాపూర్ 2 ఉర్దూ, తెలుగు మీడియం ప్రైమరి స్కూల్, తాటిగూడ, కోడద్, బాలాపూర్, రణదీవ్ నగర్ , పిప్పర్ వాడ, అడ లలో ప్రారంభించడం జరిగిందని అన్నారు . ప్రైమరీ స్కూల్ హై స్కూల్ లలో కంప్యూటర్ సిస్టమ్స్ ల్యాబ్ తప్పని సరిగా ఉండాలని, మైక్ హెడ్సెట్ ఇవ్వడం జరిగిందని, నలుగురు ఉపాధ్యాయులు హైదరాబాద్ లో శిక్షణా తీసుకున్న వారు ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారని, విద్యాశాఖ, ఏషియా ఫౌండేషన్ వారి కో–ఆర్డినేషన్‌తో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టడం జరిగిందనీ, మూడవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు ఎవరైతే పిల్లలు వెనుకబడి ఉంటారో వారిని గుర్తించి వెనుకబడిన వారిని ఏబిసి కేటగిరీలుగా విభజించి బి,సి కేటగిరి వారిని వారిలో పది మందిని పిల్లలను తీసుకొని వీరికి మాత్రమే ఏఐ ద్వారా బోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో 16 మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు పిల్లలకి 20 నిమిషాల సెషన్ ఉంటుందని వారానికి నాలుగు సెషన్ లలో పిల్లలకి మౌస్, లాగిన్ ఎలా చేయడం టీచర్స్ దగ్గరుండి నేర్పించాలని, 3 నుండి 5వ తరగతిలో నేర్చుకుంటే పదవ తరగతిలో మంచి రిజల్ట్ వస్తుందని, పెప్పర్ వాడ స్కూల్ కూడా టాప్‌లో ఉండాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిప్పరవాడలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ కార్నర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యూట్రిషన్ డే లో భాగంగా వివిధ రకాల కూరగాయలు పండ్లు పాలు గుడ్ల లో లభించే. పోషకాలు విటమిన్‌లను వివరించిన తీరును ఆసక్తిగా గమనించి ప్రధానోపాధ్యాయులు శశికళను, ఉపాధ్యాయులు అనితను విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు శుభ్రమైన, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి ప్రణీత పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

- రోగులకు సకాలంలో పౌష్టికాహారం అందిచాలి
- విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి
- ప్రజల సౌకర్యార్థం నూతన ఆస్పత్రి భవన నిర్మాణం
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్.ఎం.ఓ. భీష్మలతో కలిసి ఆసుపత్రిలోని ఆరోగ్యశ్రీ, సాధారణ, డయాలసిస్ వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, హాజరు పట్టికలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు కనీస సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలోని పడకలకు సరిపడా దుప్పట్లు అందుబాటులో ఉన్నాయని, ఆసుపత్రిలోని ప్రతి రోగికి దుప్పటి అందించడం జరుగుతుందని, రోగి మారినప్పుడు తప్పనిసరిగా దుప్పటి మార్చడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఓ.పి. సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని, ఆధార్ కార్డు ఆధారిత హాజరు తీసుకోవడం జరుగుతుందని, వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో పౌష్టి కాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఆసుపత్రి భవనం పాతది అయిందని, ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో నూతన భవన నిర్మాణం చేపట్టి పనులు పురోగతిలో ఉన్నాయని, 3 నెలల్లో పనులు పూర్తి చేసి ఆసుపత్రిని నూతన భవనంలోకి తరలించేందుకు చర్యలు తీసుకుంటామని, తద్వారా మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో ప్రజలు



ఇబ్బందులు పడకుండా పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో



ప్రతి రోజు దాదాపు 600 మంది ప్రజలు ఓ.పి. సేవలు పొందుతున్నారని, వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రికి ఒక పేషెంట్‌తో ఒక సహాయకులు రావాలని, వైద్యులు, సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాద పూర్వకంగా మెదలాలని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఆహారం, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిని పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు

**సారంగాపూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

అడెల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి విలాస్ రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా కేంద్రంలో లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా విషయం తెలుసున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సోమవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడారు. తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.వీరి వెంట నాయకులువెంకట రమణారెడ్డి,గడ్డం నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మ సాయన్న తదితరులున్నారు.

## వసతి గృహాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి

**కోటపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ వసతి గృహాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు కోటపల్లి తహసీల్దార్ రాఘవేంద్రరావు, ఎంపీడీవో లక్ష్మయ్య, ఎస్సై రాజేందర్ అన్నారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలను సందర్శించిన వారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఎస్సీ హాస్టల్‌లో సమస్యలను కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. బాలికలు ఉన్న వసతి గృహాల్లో మహిళ కానిస్టేబుళ్లను నియమించనున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ తహసీల్దార్ నవీన్ పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను త్వరితగతిన పరిష్కరంచాలి





- ప్రజా అర్జీల పట్ల నిర్లక్ష్యం వద్దు...
- ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలి
- వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వచ్చే రోగులకు మందులు అందుబాటులో ఉంచాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి 86 అర్జీలు వచ్చాయని తెలిపారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రస్థాయిలో ఉన్నందున, జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆసుపత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల మందులు, సెలైన్ బాటిళ్లు, ఓఆర్ఎస్ పొట్లాలు తగినన్ని అందుబాటులో ఉంచాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని అందించాలన్నారు. జిల్లాలో కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పోనికి కర్రను సమకూర్చుకోవడానికి పొనికి వనాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు డిఆర్డిఓ విజయలక్ష్మి ని కలెక్టర్ అభినందించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమకూర్చిన స్టీల్ నీళ్ల సీసాలను కలెక్టర్ అధికారులకు అందించారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో భాగంగా స్టీల్ నీళ్ళ సీసాల వైపు మళ్లిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అన్ని కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఈ కలెక్టర్ సందర్భంగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం లేని అమ్మాయి ఎలా చనిపోతుంది

**ఇచ్చోడ, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిక చిక్రం లాలిత్య ఆకస్మికంగా చనిపోయిన విష యాన్ని సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రస్తావించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అధికారులు ఏదో దాచిపెడుతుకున్నారని, ఎలాంటి సమస్యలు లేని అమ్మాయి నిద్రలో ఎలా చనిపోతుందని ప్రశ్నించారు. ఆసుపత్రిలో పాము కాటు అంటున్నారని, అధికారులు నిద్రలో చనిపోయిందంటున్నారని నిలదీశారు. ఈ విషయంపై ఎవరికీ పట్టింపు లేదని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిపై శ్రద్ద చూపి దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విదేశాలకు వెళ్లిన



విద్యార్థులకు అన్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు విదేశాల్లో చదువుల కోసం రూ.25 లక్షలు ఇస్తానని చెప్పి ఇప్పుడు ఇవ్వడం లేదని, ప్రభుత్వం వెంటనే ఓవర్సీస్ స్కాలర్షిప్‌లు మంజూరు చేయాలని కోరారు.

## కరాటేలో అక్క, తమ్ముళ్లు ప్రతిభ

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నాయుడు వాళ్ళకు చెందిన అక్క సమ్రీన్ ఫిర్దోస్, తమ్ముడు ముగింఖాన్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెడ్ బెల్ట్ కు అర్హత సాధించారు. వీరిని చీఫ్ ఎగ్జామినేనర్ తేజేందర్ సింగ్, భాటియా, శ్రీకాంత్, స్వామి, పావని, శ్రీజ, చిరంజీవి, మనీషా, శేఖర్, తదితరులు సోమవారం అభినందించారు.



# ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు గ్రీవెన్స్ డే
- ఫిర్యాదులపై వెంటనే సంబంధిత ఎస్ఐలకు ఫోన్ ద్వారా పరిష్కరించాలని సూచన

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ప్రజలు సమస్యలపై జిల్లా ఎస్పీని ప్రతి సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు సంప్రదించవచ్చు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రతి సోమవారం ప్రత్యేకంగా ప్రజల కోసం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు పోలీసు ముఖ్య కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలపై తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులను సమస్య పరిష్కారాలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్‌లో ప్రజల కోసం ప్రత్యేకంగా రిసెప్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సమస్య పరిష్కారం కానప్పుడు జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈరోజు సోమవారం 8 ఫిర్యాదులు అందగా వాటిలో కొన్ని కుటుంబ సమస్యలు, కేసుల పరిష్కరించే సమస్యలు, కుటుంబ వ్యవహారాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఫిర్యాదులు అందిన వెంటనే ఫిర్యాదుదారుల సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనల నుంచి పరిష్కరించాలన్నారు. అధికారుల దృష్టికి వచ్చినప్పుడు సమస్యల పరిష్కారం సత్వరమే సాధ్యమవుతుందని హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ. కార్యక్రమంలో సిసి శ్రీనివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కోటపల్లి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల 9వ తరగతి చదువుతున్న పారిపెల్లి సుప్రియ అండర్ 18 విభాగంలో జావెలిన్ త్రోలో బంగారు పతకం, 8వ తరగతి చదువుతున్న నాయిని శ్రీనిజ అనే విద్యార్థిని అండర్ 14 విభాగం లో 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో రెండు బంగారు పతకాలు సాధించినట్లు వివరించారు. నెల 23 న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీరు విద్యార్థులు పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన పాఠశాల విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు అశోక్, మధునయ్య, వ్యాయమ ఉపాధ్యాయుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు లావణ్య అభినందించారు.

## జిల్లా పరీక్షల సహాయ కమిషనర్‌గా పరమేశ్వర్

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా విద్యాశాఖ పరీక్షల సహాయ కమిషనర్ గా పని చేసిన సిద్ధ పద్మ ఈనెల 12న రాజీనామా చేశారు. ఆమె రాజీనామా చేయడంతో నిర్మల్ పట్టణంలోని సోమవార్‌పేట్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న మూడారపు పరమేశ్వర్‌ను జిల్లా విద్యాశాఖ పరీక్షల సహాయ కమిషనర్‌గా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## 'జగదీశ్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలి'

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
స్పీకర్ గడ్డం ప్రసాదైపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్రా రెడ్డి సభ్యత్వం రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యాం నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ప్రజాప్రతినిధులు ప్రజలకు రోల్ మోడల్‌గా నిలవాలని, ఇలా సభాపతి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. సమావేశంలో నాయకులు తిరుపతి, రమేశ్, పరశురాం, మురళి, బాలేష్, అన్నారావ్, రవినాయక్, రవీందర్, నిజాం, జక్కన్న, సత్తన్న, శంకర్నాయక్, దుర్గం సోమయ్య, మధు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ద్విచక్ర వాహన ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన ఘటన నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జి) మండలంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. నిర్మల్ వైపు నుండి వస్తున్న బైక్ నందన్ నుండి రాంపూర్ వెళ్తున్న మరో బైక్ ఎదురుదురుగా వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయని, 108 కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

## మంచి ఫలితాలు తీసుకువచ్చేలా కృషి చేయాలి




**కుభీర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
మండలంలో ఉన్న ఆయా పాఠశాల విద్యార్థులకు రానున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చేలా కృషి చేయాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ అన్నారు. సోమవారం కుభీర్ మండలంలోని పార్డి (బి) ఎల్‌బిఎం ఉన్నాత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా మండల విద్యాధికారి విజయ్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.రానున్న మూడు రోజులో నిర్వహించే వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకువచ్చి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపధ్యాయులకు మంచి పేరు తీసురవాలని కోరారు. ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి నృత్యాలు చేసి పలువురిని అనదించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భోజన్న, చిరంజీవి, మధవ్, మీరా మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంపై అనుచిత పోస్టులు పెడుతున్న నిందితులపై ఫిర్యాదు

**యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరికిళ్ళ పరమేశ్వర్**



**ఉట్నూర్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర హితం కోసం చేస్తున్న అభివృద్ధి పనులను జీర్ణించుకోలేక సోషల్ మీడియా వేదికగా రండ రేవంత్ అంటూ రవి పులుసు ఎన్ఆర్ఐ చేసిన వ్యాఖ్యలను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరికీళ్ళ పరమేశ్వర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో రవి పులుసు ఎన్ఆర్ఐపై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పేదల సంక్షేమానికి ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు.కేసీఆర్ దొర ఫాంహౌస్ కే పరిమితమై సిరిసంపదలు గల తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చరని, ఎందరో మంది విద్యార్థులు స్వరాష్ట్ర సాధన కోసం బలిదానాలు చేసుకుంటే,వారి కుటుంబాలను పట్టించుకోలేదని,1సంవత్సర కాలంలో తెలంగాణను పునర్ నిర్మాణం చేసేందుకు పూనుకున్న సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని పింకిలు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తూ... తప్పుడు కూతలు కుస్తున్నారని, యావత్ తెలంగాణ లోకం గమనిస్తుందన్నారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఫహీం, అబ్రార్, జూబెర్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ నిర్వీర్యాన్ని అడ్డుకోవాలి

**పీఎం శ్రీ పథకాన్ని ఉపసంహరించుకోవాలి - కేంద్ర ప్రభుత్వ తీరుపై అంగన్‌వాడీల ఆగ్రహం**




**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్ శాఖను నిర్వీర్యం చేయాలని చూస్తుందని, వెంటనే ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు డిమాండ్ చేశారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ, మొబైల్ సెంటర్స్, ఎన్ఈసీని తక్షణమే రద్దు చేయాలని కోరారు. ఆయా డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. అదే విధంగా న్యాయస్థానాల తీర్పుల ప్రకారం గ్రాట్యుటీ, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా 1వ తేదీన అంగన్వాడి టీచర్లు, హెల్పర్లకు వేతనాలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయవద్దని రంజిత్ కుమార్ సూచించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు 18 వేల రూపాయల కనీస వేతనంతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం 23 డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ దీపక్ కుమార్‌కు సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు భానుమతి, ఉపాధ్యక్షురాలు రాజమణి, కమిటీ సభ్యులు సరిత, శంకరమ్మ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
శాంతిభద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్ నిర్వహించనున్నట్లు బైంసా ఏఎస్పీ అవినాష్కుమార్ తెలిపారు. మండలంలోని లింబా(కె) గ్రామంలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా సోదాలు చేశారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు చెప్పవద్దని సూచించారు. ప్రతీ వాహనదారుడు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు పెడతామన్నారు. మహిళలకు భద్రత, భరోసా కల్పించేందుకు ఎస్పీ జానకీ షర్మిల ' 'పోలీసు అక్క 'కు శ్రీకారం చుట్టారని తెలి పారు. తనిఖీల్లో 82 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో స్వాధీనం చేసుకోగా మీసేవ ద్వారా చలాన్లు చెల్లించిన వాహనాలు అప్పగించారు.

## లోఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు

**భీమారం, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలోలో ఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుందని విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్ తెలిపారు. భీమారంలో 33/11 కేవీ విద్యుత్ సబ్స్టేషన్లో రూ. కోటితో ఏర్పాటు చేసిన 8ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సబ్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. వేసవి ఎండల కారణంగా విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సబ్‌స్టేషన్‌లో పలు పరికరాలను కొత్తగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల డీఈ కైసర్, ఏడీఏ. బాలకృష్ణ ఏఈ పాల్గొన్నారు.



## నూతన సీసీ రోడ్డు మంజూరు

**నెన్నెల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలం మెట్ పల్లి గ్రామస్థులు గత నెల రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యేని కలిసి గ్రామ ప్రధాన రహదారి పోషమ్మ దేవాలయం నుండి పల్లె ప్రకృతి వనం, రావుల రాజేష్ ఇంటి వరకు, ఒరేం లస్మయ్య ఇంటి వరకు నూతన సీసీ రోడ్డు పనులను అడగగా గ్రామస్థులు కోరగా స్పందించిన ఎమ్మెల్యే వివిధ ఫండ్ల ద్వారా మెట్ పల్లి గ్రామానికి సుమారు రూ. 30 లక్షల నూతన సీసీ రోడ్డు కొరకు గ్రామానికి మంజూరు చేశారు. ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

## యూజీసీ సంస్కరణలు వ్యతిరేకించాలి



**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ విద్యార్థుల చేతుల మీదుగా గోడపత్రికలు సోమవారం పీడీఎస్ యూ విడుదల చేసింది. విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేలా రూపొందించిన యూజీసీ నూతన సంస్కరణలను వ్యతిరేకించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు అఖిల పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 20న శాతవాహన, 26న పాలమూరు, 27న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గోదావరిలో దూకిన మహిళ..
## కాపాడిన స్థానికులు

**బాసర, మార్చి 17 (ప్రభాత సమాచారం)**



బాసర గోదావరి నదిలో దూకి నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం అభంగ పట్నం గ్రామానికి చెందిన సత్తేపల్లి లక్ష్మి సోమవారం ఆత్మహత్యకు ప్రయత్నించింది. అటుగా వెళుతున్న స్థానికులు చెన్నాగౌడ్, సాజిత్, ముజ్జు గమనించి ఆ మహిళలను గోదావరినదిలో నుంచి బయటకు తీసి ప్రాణాలను కాపాడారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## గుర్తు తెలియని వ్యక్తి
## మృతదేహం లభ్యం

**మందమర్రి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అందుగులపేట జాతీయ రహదారి పై ఓవర్ బ్రిడ్జి ముగింపు సమీపంలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మృతుడి ఒంటిపై నీలిరంగు చొక్కా, జీన్స్ ప్యాంట్ ఉన్నాయని, ప్యాంటు జేబులో ఆదివారం మధ్యాహ్నం బెల్లంపల్లి నుంచి మంచిర్యాల వైపు వెళ్లే పల్లె వెలుగు బస్సు టికెట్ లభించిందని తెలిపారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో భద్రపర్చామని పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు 87126 56570 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

# బాధితులకు అండగా భరోసా సెంటర్



## ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

బాధితులకు అండగా జిల్లా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని ఎస్పీ డీవీ శ్రీనివాస రావు అన్నారు. సోమవారం ఉమెన్ సేఫ్టీ వింగ్ ద్వారా వచ్చిన విక్టమ్ అసిస్టెంట్ ఫండ్ ను బాధిత మహిళలైన ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.60 వేల చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల్లో బాధిత మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని, మెడికల్ ఎగ్జామినేషన్‌లో కూడా బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. భరోసా ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు సేవలు, కౌన్సెలింగ్, వైద్య, న్యాయసేవలు అందిస్తామన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది వివిధ ప్రాంతాల్లో మహిళలకు, చిన్న పిల్లలు బాధింపబడినట్లయితే తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. బాధితులు 87126705 61 నంబర్‌కు లేదా 100 ద్వారా భరోసా కేంద్రాన్ని సంప్రదించ వచ్చుని సూచించారు. క్యాక్రమంలో భరోసా సెంటర్ ఇన్‌చార్జి మహిళా ఎస్సై తిరుమల, లీగల్ సపోర్టర్ పర్సన్ శైలజ, డీసీఆర్బీ డీఎస్పీ కరుణాకర్, స్పెషల్ బ్రాంచి ఇన్స్‌పెక్టర్ రాణా ప్రతాప్, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్, ఆర్ఐ పెద్దన్న, సీసీకిరణ్‌లు పాల్గొన్నారు.

**ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ...**

జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్సైలు, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందగా పోలీసు సేవల్ని విని యోగించుకోవాలని సూచించారు. వారివారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు సహకరిస్తారని తెలిపారు. ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిష్కరిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని అన్నారు. ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

## కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా




**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు పెన్షన్‌ను పెంచి ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు నగేష్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. నామినేటెడ్ పోస్టుల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని, యూడీఐడీ కార్డులను జారీ చేయాలన్నారు. దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వ దివ్యాంగుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకోవాల లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని చేస్తామని వారు హెచ్చరించారు.

## ఉస్మానియా వర్సిటీని సందర్శించిన ప్రవీణ్

**బెల్లంపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్, కొంకటి లక్ష్మి నారాయణ, రాంబాబు నాయక్‌లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ హాల్ లో విద్యార్థులు, ఉద్యోగులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని వాటి సత్వర పరిష్కారానికై వైస్ ఛాన్స్ లర్ కుమార్ కి ఆదేశాలు జారీ చేసి ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఖాసీం,రాథోడ్ నాయక్, యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాణహిత ప్రాజెక్టు
# నిర్మాణంలో సర్కార్ విఫలం
### బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం



**కౌటాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం అన్నారు. కౌటాల మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాణహిత ప్రాజెక్టు చేపడుతామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని పేర్కొన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో రూ.200 కోట్లు ప్రాజెక్టుకు కేటాయించినట్లు చెప్పి వాటి ఊసే ఎత్తడం లేదని ఆ డబ్బులు ఎటు పోయాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టుపై సరైన నిర్ణయం తీసుకుని వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాంత రైతులు ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయి అన్ని విధాల నష్టపోయారన్నారు. ఉన్న భూములకైనా నీళ్లు వస్తాయని ఎదురు చూస్తుంటే ఆ ప్రాజెక్టు కాస్త కాళేశ్వరానికి తరలిపోయిందన్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ప్రాణహిత ప్రాజెక్టుకు అన్యాయం చేసిందన్నారు. రాజేందర్ గౌడ్, విజయ్, రవి, అశోక్, సత్యనారాయణపాల్గొన్నారు.

## చెక్‌బౌన్స్ కేసులో ఆరు నెలల జైలు

**చెన్నూరు, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి పి రవి సోమవారం చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఆరు నెలల జైలు శిక్ష 4లక్షల జరిమానా వేశారు. 2019 సంవత్సరం మే నెలలో బొమ్మాపూర్ గ్రామానికి చెందిన సోమనపల్లి దేవేందర్ వేసిన చెక్ బౌన్స్ కేసు అండర్ సెక్షన్ 138 నేరం రుజువు కావడంతో మంచి ర్యాల పట్టణానికి చెందిన ముద్దాయి చీపురుశెట్టి దినపతి కి అండర్ సెక్షన్ 255 (2) సీఆర్పీసీ ఆరు నెలల జైలు శిక్షతో పాటు 4లక్షల జరిమానా విధిస్తున్నట్లు సివిల్ జడ్జి రవి తీర్పును ఇచ్చారు.

# ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేస్తే సహించం



**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ఐసీడీఎస్ ను నిర్వీర్యం చేస్తే సహించేది లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు గంగామణి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం అంగన్వాడీలు ధర్నా, వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మార్చి 17, 18 తేదీలలో 48 గంటల ధర్నా, వంటావార్పు ఉంటుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రైవే టీకరణ విధానాలతో ఐసీడీఎస్ ను క్రమంగా నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని, ఇది అమలు జరిగితే ఐసీడీఎస్లు మూతపడే పరిస్థితి వస్తుం దన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు భిన్నంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్ ఈపీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. అంతకుముందు ఆశా వర్కర్ యూనియన్ నాయకులు అంగన్వాడీ ధర్నాకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రకళ, భాగ్య, రామలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లలిత, జిల్లా కోశాధికారి శైలజ, జిల్లా ఉపాధ్యక్షురాలు గంగామణి, రజియా, విజయ, ప్రసాద, భాగ్య, వనజ పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను
# క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల ను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్ర మంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషిచేయాలని, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు..**
రెబ్బెన మండలం గోలేటికి చెందిన మల్లయ్య తాను పుట్టుకతో దివ్యాంగుడినని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన ఎర్ర లక్ష్మీకాంత్ తనకు గిరి వికాసం పథకం కింద మంజూరైన బోరుకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన మొగిలి తాను సాగు చేస్తు న్న పోడు భూమిని సర్వే నిర్వహించి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం కుకుడ గ్రామానికి చెందిన మెరుగు రమేష్ తమ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టాలని దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన ఓంకార్ అభిలాష్ తన తండ్రి పేరిట దహెగాం మండలం కమ్మ ర్‌పల్లి శివారులో గల లావుని పట్టా భూమి కొందరు ఆక్ర మించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హన్మకొండ జిల్లాకు చెందిన మీర్ సలీం అలీ తనకు కౌటాల మండలం మొగడ్‌దగడ్ గ్రామ శివారులో ఉన్న పట్టా భూములకు పట్టాదారు పాసు పుస్తకం జారీ చేయాలని కోరారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన తెలుకుంట్ల పుష్ప తనకు చెందిన ఇంటి స్థలంలో ఇతరులు వచ్చి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పాసిగాం గ్రామానికి చెందిన శాంతబాయి తనకు గల పట్టా భూమి దరణి పోర్టల్‌లో మిస్సింగ్ అయినందున తగు చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. బాబాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మణ్ తమ తల్లి మరణించిందని తనకు వారసత్వ ధ్రువపత్రం జారీ చేయాలని దరఖాస్తు అందజేశారు.



## ఆదిలాబాద్ ఎస్పీని కలిసిన
# ఎడిటర్స్ సంఘం సభ్యులు

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పత్రిక ఎడిటర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మడప సంతోష్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్‌లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు నరేష్ కుమార్, ఎల్చూర్ వార్ సతీష్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

# అంగన్వాడీల ఆందోళన

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకం, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను రద్దు చేయాలనే డిమాండ్‌తో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వ ర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట 48గంటల మహాధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంగన్వాడీలు, ఆయాలు కలెక్టరేట్ ఎదుట బైఠాయించారు. నూతన జాతీయ విద్యావిధానం అమలైతే అంగన్వాడీ కేంద్రాల మనుగడే ఉండదన్నారు.

# వేధింపులకు పాల్పడిన నిందితుడిని శిక్షించాలి

**భైంసాలో రాస్తారోకో చేసిన విద్యార్థిని కుటుంబసభ్యులు**

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
మైనర్ బాలిక కదం కోమల్ ఆత్మహత్య ఘటనకు ఓ యువకుడి వేదింపులే కారణమని, వేధింపులకు గురిచేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సోమవారం బస్టాండ్ ముందుగల రహదారిపై కుటుంబికులు, బంధు వులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఆదివారం భైంసాలోని పులేనగర్‌లో 8వ తరగతి చదివే ఓ మైనర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరినీ కలిచి వేసింది.అయితే అదే గల్లికి చెందిన ఓ యువకుడు సోషల్ మీడియా ద్వారా రోజు వేదింపులకు గురి చేయడం ద్వారే ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ సంఘటన స్థాలానికి చేరుకొని నిందితుడిని పట్టుకుంటామని చెప్పడంతో నిరసన దారులు శాంతించారు. అనంతరం ఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం**

**ఇంద్రవెల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో శనగల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తం ముఖాడే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగులు కేంద్రాల వద్దే అమ్మాలని అన్నారు. రైతులు మధ్య దళారులను నమ్మి ధ్యానం విక్రయించి మోసపోద్దని ఆయన సూచించారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పంటలకు గిట్టు బాటు ధర కలిపిస్తున్నాయని, రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని పేర్కొన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి గణేష్,మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, పిఏసిఎస్ సిబ్బంది, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ వర్సిటీ డిగ్రీ
# పరీక్షల ఫీజు చెల్లించండి



**బెల్లంపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 28వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ కోఆర్డినేటర్ మహమ్మద్ రఫీక్ తెలిపారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ చదువుతున్న రెండవ, నాలుగవ, ఆరవ, సెమిస్టర్ విద్యార్థులు ఈ మేరకు నిర్ణయించిన ఫీజులు మీసేవ ద్వారా గాని, ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని ఆన్లైన్ లో 'ఆక్టోపాడ్' ద్వారా చెల్లించవలసి ఉంటుందని పేర్కొన్నారు.ఏప్రిల్ లో జరగనున్న రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్షల నిమిత్తం కాకతీయ విశ్వవిద్యాలయం అవకాశాన్ని కల్పించిందన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన
# హామీ అమలు చేయాలి

**ఆసిఫాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి త్రివేణి డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట 48 గంటల ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసీడీఎస్ను నిర్వీర్యం చేయాలని భావిస్తోందన్నారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విధానం చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది అమలైతే ఐసీడీఎస్లో అనేక మార్పులు జరుగుతాయన్నారు. నూతన జాతీయ విద్యావిధానం అమలైతే అంగన్వాడీ కేంద్రాల మనుగడే ఉండదన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తిప్పి కొట్టాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమా చారి, అంగన్వాడీ యూనియన్ నాయకులు వనిత, రాజేశ్వరి, అంజలి, మల్లేశ్వరి, షీలా, జయప్రద, జ్యోతి, జయ, వాణి, రమన తదితరులు పాల్గొన్నారు.

# వేలంలో పాల్గొంటేనే సింగరేణి మనుగడ

**ఏఐటీయూసీ అధ్యక్షుడు ఏ.సీతారామయ్య**




**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**
బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొంటేనే సంస్థకు మనుగడ ఉంటుందని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సోమవారం ఆయన ఆర్కే 5గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త బొగ్గు గనుల చట్టం ప్రకారమే గనులు కేటాయిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి వేలంలో పాల్గొనేలా యాజమాన్యాన్ని ఆదేశించాలని అన్నారు. డైరెక్టర్(పా), సీఎండీ, జేసీసీ సమావేశాల్లో కార్మికుల ప్రధాన డిమాండ్లను యా జమాన్యం ముందుంచామని తెలిపారు. కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని, అలవెన్సుపై ఆదాయ పన్నును సంస్థనే చెల్లించాలని, మెడికల్ అన్ఫిట్ మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ సూపర్వైజర్లకు సర్ఫేస్ సూటబుల్ జాబ్ ఇవ్వాలని, 11 రకాల అలవెన్సును పెంచాలని తదితర డిమాండ్లకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.33 వేల కోట్ల బకాయిలను సింగరేణికి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముల్క సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా, సహాయ కార్యదర్శి మొత్కూరి కొమురయ్య, ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, నాయకులు అడ్డు శ్రీనివాస్, గొల్లపల్లి రామచందర్, సత్తిరెడ్డి భోగ మదనయ్య పాల్గొన్నారు.



## డిశ్చార్జ్ అయ్యారు



డీహైడ్రేషన్, గ్యాస్ట్రిక్ సమస్య కారణంగా ఆయన ఒకింత అస్వస్థతకు గురయిన ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆదివారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం రెహమాన్ ఆరోగ్యంగానే ఉన్నట్లు ఆయన సోదరి రిహానా వెల్లడించారు. .. ఈ మేరకు చికిత్స తీసుకున్నారని ఆమె తెలిపారు. అపోలో వైద్యులు సైతం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. డీహైడ్రేషన్‌తోనే ఆయన ఆస్పత్రిలో చేరారని.. చికిత్స తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు. ఛాతీ నొప్పి కారణంగా ఆయన ఆస్పత్రిలో చేరారని తొలుత కథనాలు ప్రచురితమయ్యాయి. విషయం తెలిసి అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆయన వేగంగా కోలుకోవాలని కోరుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు.

# మళ్లీ ఏమైంది?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చివరగా 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో మనముందుకు వచ్చింది. ప్రస్తుతం 'రక్త బ్రహ్మాండ్' మూవీతో పాటు తన సొంత నిర్మాణంలో 'మా ఇంటి బంగారం' సినిమాలో నటిస్తోంది. అలాగే తన నిర్మాణంలో ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ఆధ్వర్యంలో తొలి ప్రాజెక్టు 'శుభం' మూవీ చిత్రీకరణ కూడా స్టార్ట్ చేసినట్లు సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. తాజాగా సామ్ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అయితే అందులో ఈ భామ హాస్పిటల్ బెడ్‌పై సెలైన్ ఎక్కించుకుంటున్న ఫొటో కూడా షేర్ చేసింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇక దాన్ని చూసిన ఆమె అభిమానులు సమంతకు ఏమైందని ఆందోళన చెందుతున్నారు.





## బాలీవుడ్ లో టైమ్ బాగుంది

2022లో వచ్చిన 'పక్కా కమర్షియల్, థాంక్యూ' వంటి చిత్రాల తర్వాత తెలుగులో మరో మూవీ అనౌన్స్ చెయ్యలేదు హీరోయిన్ రాశీఖన్నా. ప్రజెంట్ తెలుగులో సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా'లో నటిస్తుంది. తెలుగులో రెండేళ్ల తర్వాత చేస్తున్న ఏకైక ప్రాజెక్ట్ ఇది. అంతే కాదు మరో తెలుగు మూవీరి సైన్ చేసినట్లు టాక్ కూడా లేదు. హిందీలో మాత్రం 'టైమ్' అనే మూవీలో నటిస్తుంది. 12th హీరో విక్రాంత్ మాస్సేతో, అలాగే రాజ్ అండ్ డీకే హిట్ సిరీస్ ఫర్జీ సీక్వెల్లో కూడా నటించబోతుందని టాక్. ఇలా హిందీలో వరుస ప్రాజెక్టులు చేస్తూ.. తెలుగులో సంవత్సరాల గ్యాప్‌తో మూవీస్ చెయ్యడంతో.. బాలీవుడ్ ముద్దు.. టాలీవుడ్ వద్దు అనుకుంటుందా రాశీ ఖన్నా అంటూ చర్చించుకుంటున్నారు నెటిజన్లు.

## మోనోక్రోమ్ మ్యాజిక్ చేస్తోంది



బ్యూటీ రుహాని శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ బ్యూటీ తమిళ చిత్రం బెంచ్ కార్తీ అనే సినిమా ద్వారా సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత చి. లా. సౌ చిత్రంలో అవకాశం దక్కించుకుని.. అందులో ప్రధాన పాత్రలో నటించింది. విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుందని చెప్పుకోవచ్చు. తర్వాత రుహాని శర్మ హిట్: ది ఫస్ట్ కేస్, నూటొక్క జిల్లాల అందగాడు వంటి చిత్రాలలో నటించింది . 2019 లో ఆమె కమలతో మలయాళంలో అరంగేట్రం చేసి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. రుహాని పంజాబీ మ్యూజిక్ వీడియోలలో కూడా కనిపించి జనాల్ని అలరించింది. తన అందచందాలతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తుందనడంలో అతిశయోక్తిలేదు. ఒక్కోసారి సంప్రదాయ దుస్తుల్లో దర్శనమివ్వగా.. ఒక్కోసారి హీట్ పుట్టించే దుస్తుల్లో కనిపిస్తుంటుంది. అయితే తాజా రుహాని శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో తను డిఫరెంట్ లుక్‌లో దర్శనమిచ్చింది. ఈ పిక్స్ కు 'మోనోక్రోమ్ మ్యాజిక్' అంటూ ఓ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది.

## రంగమ్మత్తకు కోపమొచ్చింది



రీసెంట్ గా సుకుమార్ దర్శకత్వంలో బన్నీ హీరోగా వచ్చిన 'పుష్ప మూవీలో సునీల్ భార్య దాక్షాయణిగా నటించి మెప్పించింది అనసూయ. తన నటనతో అందరికీ షాక్‌కు గురి చేసింది. ఇక రీసెంట్‌గా ఈ చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'పుష్ప2'లో కూడా నటించి అలరించింది. అలా ఓ పక్కా సినిమాలతో బిజీ ఉన్నప్పటికీ నిత్యం సోషల్ మీడియాలోనూ యాక్టీవ్‌గా ఉంటూ తన హాట్ హాట్ ఫొజులతో కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది.ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న అనసూయను స్టేజ్ కింద ఉన్న ఓ నెటిజన్ ఆంటీ అని పిలిచాడు. దానికి అనసూయ ఫుల్ కోపంతో దమ్ముంటే స్టేజ్ మీదకు రారా.. పైకి వచ్చి ఆంటీ అను అన్నది. అలాగే పైకి రావాలంటే టాయిలెట్ పడుతుందా అని సింబాలిక్‌గా చూపించింది.

## మా 'బంగారం' దమ్మున్నోడు

పవన్ కళ్యాణ్ నటించిన 'బంగారం'అనే సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన బ్యూటీ మీరా చోప్రా తన అందం, అభినయంతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. కానీ ఈ మూవీ తర్వాత తెలుగులో మరో సినిమా చేయలేదు. ఇక కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. తాజాగా మీరా చోప్రా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. అందులో.. 'పవన్ కళ్యాణ్ దమ్మున్న నాయకుడు. కేవలం గట్స్ మాత్రమే కాదు.. తెలివి, బుద్ధి, జ్ఞానం ఉన్న నాయకుడు' అంటూ తెగ పొగిడేసింది.



# ఏదీ చేజారనీకు..

ఇతరుల నుంచి మన అవసరానికి తీసుకునే డబ్బు, వస్తువులు తిరిగి ఇచ్చే సమయానికి అంతగా ఆసక్తి చూపించం. ఇది సగటు మానవుడి సహజ లక్షణం. తీసుకునేటప్పుడు ఉండే వినయం, విధేయత ఇచ్చేటప్పుడు ఉండదు. మలయాళ లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'పొన్‌మ్యాన్'లో కథ కూడా ఇదే.



### కథ

మధ్యతరగతి కుటుంబాలకు అవసరానికి నగలు సమకూర్చి తర్వాత డబ్బులు వసూలు చేసుకునే పీపీ అజేశ్ (బసిల్ జోసెఫ్) గోల్డ్ జ్యువెలరీ సేల్స్ ఏజెంట్. పెళ్లికూతురి కుటుంబం అవసరం మేరకు నగలు సమకూర్చి, వాటికి సరిపడా డబ్బును కట్న కానుకలు, చదివింపుల రూపంలో వచ్చిన వాటితో జమ చేసుకుంటాడు. ఇందుకు ముందుగానే ఆ కుటుంబంతో అగ్రిమెంట్ చేసుకుంటాడు. అలా స్టెఫీ (లిజోమోల్ జోసే) పెళ్లికి 25 సవర్ల బంగారం నగలు తెచ్చి ఇస్తాడు. పెళ్లయిన తర్వాత వచ్చిన కానుకలు లెక్కేస్తే ఇచ్చిన బంగారం విలువలో సగం కూడా రావు. వచ్చిన చదివింపుల మేరకు డబ్బు మినహాయించుకుని మిగిలిన నగలు ఇవ్వాలని అడుగుతాడు. అదిగో.. ఇదిగో.. అంటారు తప్ప, ఆ కుటుంబం నగలు ఇవ్వరు. ఈలోగా స్టెఫీ తన భర్త మరియానో (సాజిన్ గోపు)తో కలిసి అత్తారింటికి వెళ్లిపోతుంది. మరి అజేశ్ ఆ నగలను ఎలా తిరిగి రాబట్టాడు? స్టెఫీ భర్త మరియానో నుంచి ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి అన్నది చిత్ర కథ.

### ఎలా సాగింది

జోసెఫ్ మాస్ హీరో కాదు. కండలు కూడా లేవు. అనుకున్న మాట ప్రకారం ఇవ్వకుండా దాచుకున్న నగలను ఎలా వెనక్కి తీసుకొచ్చాడన్న విషయాన్ని రెండు గంటల పాటు చెప్పాలి. ఇక్కడే దర్శకుడు జ్యోతిశ్ శంకర్ మ్యాజిక్ చేశాడు. అదే 'పొన్‌మ్యాన్' కథ. ప్రతి మనిషిలోనూ రెండు ముఖాలుంటాయి. మనది అనుకున్న విలువైన వస్తువు చేజారిపోతుంటే, దాన్ని దక్కించుకోవడానికి మనిషిలోని రాక్షసుడు మేల్కొంటాడు. అజేశ్ తన నగలు తిరిగి ఇవ్వాల్సిందేనని పట్టుబడితే, అతడినే చంపాలని స్టెఫీ సోదరుడు బ్రూనో (ఆనంద్ మన్మథన్), స్టెఫీ భర్త మారియానో ఇద్దరూ అనుకుంటారు. కానీ, నీతి, నిజాయతీని అనే మరో ముఖం ఉన్న బ్రూనో ఆ పని చేయలేడు. పెళ్లి నగల విషయం చెల్లెలి భర్త మారియానోకు తెలిసిన తర్వాత అటు అతడికి సర్ది చెప్పలేక, ఇటు అజేశ్‌ను మోసం చేశానన్న బాధతో బ్రూనో ఉరివేసుకోవాలని అనుకుంటాడు. అప్పుడు అజేశ్ పలికే సంభాషణలు వింటే, చిన్న చిన్న కష్టాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్న వారికి ఓ పాఠంలా అనిపిస్తుంది. తన భార్య తెచ్చిన నగలు తన సొత్తుగా భావించే మూర్ఖుడైన మారియానో మాత్రం అజేశ్‌పై హత్యా ప్రయత్నమే చేస్తాడు. కానీ, ఆ నగలు తిరిగి వసూలు చేసేందుకు అజేశ్ వేసే ప్లాన్, మారియానో చేతిలో నుంచే వాటిని తీసుకునే సన్నివేశాలు ఉత్కంఠతో సాగుతూనే చివరి వరకూ వినోదాన్ని పంచుతాయి. అజేశ్, స్టెఫీల మధ్య ఒక ఆహ్లాదకరమైన సన్నివేశంతో ఇచ్చిన ముగింపు బాగుంది.

**చిత్రం: పొన్‌మ్యాన్**
**నటీనటులు: బసిల్ జోసెఫ్, సాజిన్ గోపు, లిజిమోల్ జోసే, ఆనంద్ మన్మథన్, దీపక్ పరంబోల్**

**రచన: జీఆర్ ఇందుగోపన్, జస్టిన్ మాథ్యూ**
**దర్శకత్వం: జోతిష్ శంకర్**
**స్ట్రీమింగ్ వేదిక: జియో హాట్‌స్టార్**

### ఎలా చేశారు

'జయ జయ జయ జయహే', 'గురువాయూర్ అంబలనాడయిల్', 'సూక్ష్మదర్శిని' వంటి చిత్రాలతో ఓటీటీ ద్వారా తెలుగు ప్రేక్షకులకు బసిల్ జోసెఫ్ సుపరిచితుడే. వాస్తవికతకు దగ్గరగా ఉండే పాత్రలను ఎంచుకుని అలరిస్తున్నాడు. ఇందులోనూ అజేశ్‌గా అతడి నటన బాగుంది. నిజాయతీ కలిగిన వ్యక్తిగా, కష్టాలు ఎదురైనప్పుడు తెలివి తేటలు, ధైర్యం కలగలిసిన వ్యక్తి పాత్రలో ఒదిగిపోయారు. స్టెఫీగా లిజోమోల్ జోసే, మారియానోగా సాజిన్, బ్రూనోగా ఆనంద్ తమ పాత్రలకు న్యాయం చేశారు. సాంకేతికంగా సినిమా బాగుంది. దర్శకుడు ఎంచుకున్న పాయింట్ చిన్నదే. ఆ కథకు తగిన విధంగానే పాత్రలను తీర్చిదిద్దుకోవడమే కాకుండా, అందులో అంతర్భాగమయ్యేలా వాటిని డిజైన్ చేసుకుని ఆసక్తికరంగా అలరించేలా తీర్చిదిద్దడంలో విజయం సాధించాడు.

# జైనథ్ మార్కెట్‌లో గందరగోళం

■ మధ్యాహ్నం వరకు నిలిచిన శనగ కొనుగోళ్లు ■ ఆందోళనకు దిగిన హమాలీలు
■ పాత వారి తొలగింపుపై ఆగ్రహం ■ మార్కెట్ చైర్మన్ రూ.4లక్షలు డిమాండ్ చేశారని గుత్తేదారు ఆరోపణ
■ పాత హమాలీలకే రైతుల మద్దతు



**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

జైనథ్ వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం గందరగోళం నెలకొంది. హమాలీలు, మార్కెట్ కార్యదర్శి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మధ్యాహ్నం వరకు ఆందోళన కొనసాగడంతో శనగ కొనుగోళ్లు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. యార్డులో ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన కొనుగోళ్లు ఆలస్యం కావడంతో రైతులు ఎండలోనే బారులు తీరాల్సిన పరి స్థితి. మార్కెట్ అధికారుల అలసత్వం కారణంగా ఈ వ్యవహారం రచ్చకెక్కింది. పాతవారితో తూ కం సాఫీగా సాగుతున్నా కొత్త వారిని రంగంలోకి దింపడంపై ఆగ్రహం వ్యక్తమైంది. బిహార్ రాష్ట్రానికి చెందిన కూలీలు కొన్నేళ్లుగా హమాలీలుగా పనిచేస్తున్నారు. వీరిని గుత్తేదారు మనోజ్ తీసుకొచ్చి ఏటా సోయా, కందులు, శనగ పంటలోడింగ్, అన్లోడింగ్, తూకం చేయించడం వంటి పనులు చేయిస్తున్నాడు. అయితే జైన థ్ మండలంలోని ఓ పార్టీకి చెందిన నాయకుడు లేబర్ లైసెన్స్ తీసుకుని కూలీలను సోమవారం యార్డుకు తీసుకువచ్చాడు. దీంతో బిహార్కు చెందిన హమాలీలు, కొత్త గుత్తేదారు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. 15ఏళ్లుగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని వాహనాల నుంచి లోడింగ్, ఆన్లోడింగ్ చేస్తున్నామని బిహార్కు చెందిన గుత్తేదారు పేర్కొన్నాడు. తమ పొట్టకొట్టి కొత్త వారిని ఎలా తీసుకుంటారని ప్రశ్నించాడు. ప్రస్తుత హమాలీలకు ముఖ ద్దాంగా ఉన్న తాను కొన్నేళ్లుగా కూలీలను తీసుకువచ్చి పనులు చేయిస్తున్నట్లు పేర్కొన్నాడు. మార్కెట్ కమిటీ చైర్మన్, కార్యదర్శి తనను డబ్బులు డిమాండ్ చేశారని తెలిపాడు. ఇటీవల చేపట్టిన సోయా, కందుల కొనుగోళ్ల సమయంలో మా హమాలీలు కొనసాగాలంటే రూ. 4లక్షలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారని అన్నాడు. తాను అంతగా ఇవ్వలేనని రూ.1.50 లక్షలు ఇస్తానని చెప్పాడు. ఈక్రమంలో చైర్మన్ కుమారుడికి ఆన్లైన్ ద్వారా రూ.1.20 లక్షలు, అలాగే మరో రూ.30 వేలు నగదు అందించినట్లు పేర్కొన్నాడు. మిగతా డబ్బుల కోసమే తనను తొలగించేందుకు కుట్ర పన్నారని వాపోయాడు. మార్కెట్ కార్యదర్శి సైతం తనను డబ్బుల కోసం వేధిస్తున్నాడని ఆరోపించాడు. కాగా శనగలు విక్రయించేందుకు వచ్చిన రైతులు పాత గుత్తేదారు, హమాలీలతోనే తాము తూకం చేయించుకుంటామని వారికి మద్దతుగా నిలిచారు. కొత్త ముఖద్దాం తెచ్చిన హమాలీలతో తమ శనగలను తూకం వేయించమని భీష్మించారు. కాగా కొత్త ముఖద్దాం తాను మండలానికి చెందిన వ్యక్తి అని బిహార్‌కు చెందిన ముఖద్దాంకు కాకుండా తాను తెచ్చిన కూలీలతోనే తూకం వేయించాలని పేర్కొన్నాడు. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాల వారికి నచ్చజెప్పారు. మధ్యాహ్నం 2గంటల తర్వాత మార్క్ ఫెడ్, నాఫెడ్, పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఈ విషయమై మార్కెట్ కార్యదర్శి దేవన్నను వివరణ కోరేందుకు పలుమార్లు ఫోన్లో యత్నించగా స్పందించలేదు. తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డిని ఫోన్లో సంప్రదించగా బిహార్ రాష్ట్రానికి చెందిన గుత్తేదారు సక్రమంగా పనులు చేపట్టడం లేదని, ఇదివరకే ఆయనను చెప్పామన్నారు. తాను డబ్బులు తీసుకున్న మాట వాస్తవం కాదని స్పష్టం చేశాడు. మార్కెట్ కమిటీ తీర్మానం చేసి ఆ గుత్తేదారుడిని తొలగిస్తామని పేర్కొన్నాడు.



# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

■ మరొకరికి తీవ్ర గాయాలు
■ మృతుల్లో చెన్నూర్ మండల వాసి
■ హన్మకొండ జిల్లాలో ఘటన
■ దైవదర్శనానికి వెళ్తుండగా ప్రమాదం



**చెన్నూరు, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

దైవదర్శనానికి వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ఆదివారం అర్ధ రాత్రి హన్మకొండ జిల్లా పరకాల కిట్స్ కళాశాల ప్రధాన రహదారిలోని ముచ్చర్ల క్రాస్ సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ఖిలా వరంగల్ తూర్పు కోటకు చెందిన మేకల సుశాంత్(19), మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం పొక్కూరు గ్రామానికి చెందిన తాండ్ర విజయ్ (19), జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం చైనా గ్రామానికి చెందిన సి.వర్ధన్ (18) స్నేహితులు. సుశాంత్ పరకాలలోని పాలిటెక్నిక్‌లో థర్డ్ ఇయర్ చదువుతుండగా, వర్ధన్ అదే కళాశాలలో పాలిటెక్నిక్ సెకండ్ ఇయర్ అభ్యసిస్తున్నాడు. విజయ్ పరకాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండియర్ చదువుతున్నాడు. వీరు ముగ్గురు అదే ప్రాంతంలోని బీసీ హాస్టల్లో ఉంటూ చదువు కొనసాగిస్తున్నారు.

**హాస్టల్ నుంచి జాతరకు..**

ఆదివారం రాత్రి 9.30గంటలకు సుశాంత్, విజయ్, సి. వర్ధన్ పరకాల నుంచి బైక్పై ఎర్రగట్టు జాతరకు బయలుదేరారు. సుశాంత్ బైక్ నడుపుతుండగా, విజయ్, వర్ధన్ వెనుకకూర్చున్నారు. వీరితోపాటు మరికొంత మంది విద్యార్థులు కూడా వారివెంట తమతమ బైక్‌పై జారతకు పయనమయ్యారు. సుశాంత్ నడుపుతున్న బైక్ను ముచ్చర్ల శివారులోని జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న ప్రాంతానికి చేరుకోగానే ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెనుకాల బైక్పై వస్తున్న స్నేహితులు 108లో ఎంజీఎంకు తరలించారు. అప్పటికే సుశాంత్ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. చికిత్స పొందుతూ విజయ్ సోమవారం తెల్లవారు ప్రాణాలు వదిలాడు. వర్ధన్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. మృతుడు సుశాంత్ తండ్రి సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. సుశాంత్ మృతితో చెన్నూరు మండలం పొక్కూరులో విషాదఛాయలు నెలకొన్నాయి.




# రైల్వే ఉద్యోగుల నిరసన

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

రైల్వే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. పెన్షన్ స్కీంలో అంశాలను ఓపీఎస్‌తో సమానంగా ప్రతి ఉద్యోగికి పింఛను ప్రయోజనాలు కల్పించాలని సంఘ్ కార్యదర్శి కరుణాకర్ డిమాండ్ చేశారు. ప్రత్యక్ష పోస్టుల సరెండర్ నిలిపివేయాలన్నారు. 12 గంటల విధులనురద్దు చేసి 8 గంటలను పునరుద్ధరించాలన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**జన్నారం, మార్చి 17 (ప్రభాత సమాచారం)**



ఈనెల 21 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామని జన్నారం మండల ఎంఈఓ విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం మూడు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల బాయ్స్, ప్రభు త్వ జిల్లా పరిషత్ పాఠశాల గర్ల్స్, లిటిల్ ఆన్స్ ప్రైవేట్ పాఠ శాలలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 620 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 32 మంది ఎనిమిది లీటర్లను ఏర్పాటు చేశా మన్నారు. ఆ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా ఫ్యాన్లు టేబుల్లు కుర్చీలు మంచినీటి సౌక ర్యం డెస్క్ బెంచీలు మరుగుదొడ్లు, అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక

**మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్లెడ భూమయ్య తెలిపారు. 5గురు సీనియర్ కోర్ కమిటీ సభ్యులు ఎరుకల రాజు గౌడ్, అమర కొండ తిరుపతి, పెరుగు మల్లికార్జున్, శ్రీనివాస్ సారథ్యంలో, ఈ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కొత్తగా ఎన్నికైన జిల్లా కార్యవర్గం అధ్యక్షులుగా ఎరుకల రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు భూక్యా లక్ష్మన్ నాయక్, ఆరె సత్యం, ప్రధాన కార్యదర్శి కోట రవీందర్, ఇంచార్జ్ పెట్టెం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫయాజ్, మెరుగు రమేష్ గౌడ్, కార్యదర్శి గుమ్ముల సాయి కిరణ్, జంగా తిరుపతి, అధికార ప్రతినిధి ఖాదర్ ఖాన్, సంయుక్త కార్యదర్శి కుంటాల లచ్చన్న, ప్రచార కార్యదర్శి టేకుమాట్ల ప్రశాంత్, ముఖ్య సలహాదారు రవి, కార్యవర్గం గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తుందని, వారి హక్కులను రక్షించేందుకు, ప్రభుత్వ స్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని కమిటీ సభ్యులు తెలియజేశారు. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కమిటీ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

# మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**



ముథోల్‌లోని రజక సంఘం సభ్యులకు ఇచ్చిన మాటను ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ నిలబెట్టుకున్నారు. స్థానిక చాకలి ఐలమ్మ కాలనీలోని రజక సంఘం భవనంలో నీటి అవసరాల కోసం బోరును వేయించారు. ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు ఇచ్చిన మాట నెరవేర్చిన ఎమ్మెల్యేకు సోమవారం కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోరిపోతన్న, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన దేవేందర్ రావు

**చెన్నూరు, మార్చి 17 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణ సీఐగా దేవేందర్ రావు సీఐగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని ఇంటలి జెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న దేవేందర్ రావు సోమవారం స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యా లయంలో విధుల్లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలు పరిరక్షించడా సిబ్బందితో పాటు ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా వహించాలని, నేరస్తులను ఉపేక్షించేది లేదని ఎంతటి వారైనప్పటికీ కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రస్తుతం పట్టణంలో సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న రవీందర్‌ను హైదరాబాదులోని బజీ ఆఫీసుకు అటాచ్ చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సీఐని స్థానిక సిబ్బంది ఘనంగా సన్మానించారు.



## సైకిల్ పై నుంచి పడి వ్యక్తి మృతి

కాసిపేట, మార్చి 17 (ప్రభాత సమాచారం)
మండలంలోని దేవాపూర్ మద్దిమాడ శివారులో సైకిల్ పైనుంచి కిందపడి ఓరియంట్ రిటైర్డ్ లోడింగ్ కార్మికుడు గాసికంటి రాజయ్య(65) మృతిచెందాడు. దేవాపూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. హాజీపూర్ మండలం సబ్బపల్లికి చెందిన రిటైర్డ్ లోడింగ్ కార్మికుడు రాజయ్య ఈ నెల 16న దేవాపూర్‌లోని తన కుమారుడు మల్లేష్ ఇంటికి వెళ్లాడు. సాయంత్రం 5గంటలకు తన స్నేహితుడిని కలవడానికి కొత్త గడ్పూరు వెళ్లి తిరిగి ఏడు గంటల ప్రాంతంలో కుమారుడి ఇంటికి బయల్దేరాడు. మార్గమధ్యంలో మద్దిమాడ శివారులోని కల్వర్టు వద్ద సైకిల్ పై నుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. అంబులెన్స్ బెల్లంపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## చెరువులోపడి ఒకరు మృతి



నర్సాపూర్ (జి), మార్చి 17 (ప్రభాత సమాచారం)
కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందిన ఘటన మండలంలని చర్లపల్లిలో సోమవారం జరిగింది. ఏఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం... రాంపూర్ అనుబంధ గ్రామం చర్లపల్లికి చెందిన సుంకరి శ్రీనివాస్(45) సోమవారం తెల్లవారుజామున కాలకృత్యాలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి గ్రామ శివారులోని ఊర చెరువు వద్దకు వెళ్లాడు. ఉదయం 9 గంటలైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లి వెతకగా ఒడ్డుపై శ్రీనివాస్ చెప్పులు కనిపించాయి. వెంటనే ఈతగాళ్లతో చెరువులో గాలించగా శ్రీనివాస్ మృతదేహం లభించింది. ప్రమాదవశాత్తు చెరువుల పడి మృతిచెందాడని శ్రీనివాస్ భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సీఎంపై అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై పోలీసుకు ఫిర్యాదు

ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కించపరుస్తూ, ఆయన ప్రతిష్టకు భంగం కలిగిస్తూ అవమాన కర అసభ్యకరమైన పోస్టులను ఎక్స్ ట్విట్టర్ ద్వారా పెడుతున్న నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి బేల మండల ఎస్సై దివ్యభారతికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఎక్స్ ట్విట్టర్ వేదికగా బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన నేరస్తులు మార్ఫింగ్ ఫోటోలు, వీడియోలు పెడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని ఎస్సైకి వివరించారు. ఈ మేరకు బేల ఎస్సై దివ్యభారత్ ఈ ఫిర్యాదు పై స్పందించి అట్టి నేరస్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# కలప అక్రమ నిల్వలపై అటవీ శాఖ దాడులు

బోథ్, మార్చి 17 (ప్రభాత సమాచారం)
బోథ్ అటవీ క్షేత్రం పరిధిలోని నేరడిగొండ మండలం కుమారి గ్రామంలో అక్రమంగా కలప నిల్వ ఉంచారన్న సమాచారంతో బోథ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టీ.ప్రణయ్ ఆధ్వర్యంలో సోమవారం అటవీ శాఖ అధికా రులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణయ్ మాట్లాడుతూ కుమారి గ్రామంలోని ఇరువురి ఇళ్లలో అక్రమంగా కలపను విలువ ఉంచగా దాడి చేసి స్వాధీనం చేసుకున్నామని, స్వాధీనం చేసుకున్నా కలప విలువ దాదాపు 30 వేల రూపాయల వ రకు ఉంటుందని అన్నారు. నిందితులు పరారీలో ఉన్నా రని వారిని త్వరలో పట్టుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అక్రమంగా చెట్లు నరికిన, అక్రమ కలపను నిల్వ ఉంచిన చట్టరీత్యా నేరమన్నారు. ఈ దా డులలో సోనాల డిఆర్ఓ అమర్ సింగ్, ఎఫ్ ఎస్ ఓ నాగోరావు,తదితరులు పాల్గొన్నారు.

## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్ల పంపిణీ

జన్నారం, మార్చి 17 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రం లోని గాంధీనగర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ 32 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా ప్లేట్లను పంపిణీ చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుర్గం తిరుపతి, ప్రశాంత్, దేవేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

సిర్పూర్ (యు), మార్చి 17 (ప్రభాత సమాచారం)
మారుమూల గ్రామీణ, ఆదివాసీ, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణ అన్నారు. సోమవారం సిర్పూర్(యూ) మండలంలోని పుల్లారా, బోగడగూడా, ఆలిగూడ, తుమ్మగూడ, శివగూడ, చౌపాన్ గూడ తదితర గ్రామాల్లో పర్యటించారు. అనంతరం నూతనంగా మంజూరైన ఆ యా రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దోపిడీకి పాల్పడిన దొంగల అరెస్ట్

మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ భవన్ వద్ద ఈ నెల 14 దోపిడీకి పాల్పడిన ఇద్దరు దొంగలను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్ తెలిపారు. సంబంధిత వివరాలను ఆయన కార్యాలయంలో వెల్లడించారు. స్థానిక బెల్లంపల్లి చౌరస్తాలో నివాసం ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగి ప్యాగ పోశంపై దాడి చేసి ఆయన వద్ద ఉన్న బంగారు గొలుసును దోచుకున్నారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేశామని, సీసీ ఫుటేజీ ఆధారంగా బండి నంబర్ను గుర్తించి దోపిడీకి పాల్పడిన దొంగలను గుర్తించామని తెలిపారు. స్థానిక సంజీవయ్య కాలనికి చెందిన ఎండీ. సమీర్, ఎండీ. జుబీర్లను అరెస్ట్ చేసి విచారించగా నేరం అంగీకరించారని తెలిపా రు. నిందితుల నుంచి బంగారు గొలుసు, కత్తి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను పట్టుకున్న సీఐ ప్రమోద్ రావు, ఎస్సై ప్రవీన్ కుమార్, సిబ్బంది సుబ్బరావ్, మహేష్, ఉపేందర్ ను డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్ అభినందించారు.





## భయం వీడి పరీక్షలు రాయాలి

తలమడుగు, మార్చి 17 (ప్రభాత సమాచారం)
తలమడుగు మండలం సుంకిడి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ స్వామి అధ్యక్షత వహించగా అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ కృష్ణవేణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్జెక్ట్ టీచర్స్ విద్యార్థులకి కెరియర్ గైడెన్స్‌పై మార్గదర్శనం చేశారు. విద్యార్థులు ఆటపాటలతో డాన్సులతో హోరెత్తించారు.

## ఫార్మాసిస్టులు బాధ్యతగా వ్యవహరించాలి



మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)
మందుల పంపిణీ, వ్యాక్సిన్లు నిల్వ చేయడంలో ఫార్మాసిస్టులు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీశ్రాజ్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య కార్యాలయంలో సోమవారం జిల్లాలోని ఫార్మసిస్టులకు ఎనీమియా ముక్త్ భారతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచో మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రి ఫార్మాసిస్టులు సూపర్ చైన్ మేనేజ్మెంటు వ్యాక్సినేషన్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వాతావరణ మార్పులతో కీటక జనిత వ్యాధులు, అసంక్రమణ వ్యా ధులు వచ్చే వీలుండడంతో వాటికి సంబంధించిన మందులను నిల్వ ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ కృపాబాయి, డిప్యూటీ డీఎంహెచో డా॥ అనిత, జిల్లా ఫార్మాసిస్టు డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## గూడెం ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

దండేపల్లి, మార్చి 17 (ప్రభాత సమాచారం)



మండలంలోని గూడెం సత్య నారాయణస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. 88 రోజుల్లో హుండీ ద్వారా రూ.7,15,865 ఆదాయం సమకూరిం దని పేర్కొన్నారు. దేవాదాయ సహాయ కమిష నరు నవీన్ పర్యవేక్షణలో చేపట్టిన ఈ లెక్కింపు లో వేదపారాయణదారు భరత్ శర్మ, అర్చకులు సంపత్ శర్మ, రామకృష్ణ, సురేష్, సత్యనారాయ ణ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## 21, 22న వాక్-ఇన్-ఇంటర్వ్యూ

మంచిర్యాల, మార్చి 17 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలోని క్యాజువాలిటీ మెడికల్ అధికారి పోస్టులను ఒప్పంద పద్దతిన భర్తీ చేసేందుకు ఈ నెల 21, 22 తేదీలలో వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎండి. సులేమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలోని క్యాజువాలిటీ విభాగంలో 5 క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ పోస్టులలో సి.ఎం.ఓ. / ఆర్.ఎం.ఓ.గా విధులు నిర్వహించేందుకు ఎం.బి.బి.ఎస్. విద్యార్హత కలిగిన వారికి ఈ నెల 21, 22 తేదీలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో వాక్-ఇన్-ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కుష్ఠు నివారణకు చర్యలు

ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)
కుష్ఠును ప్రారంభ దశలో గుర్తించి చికిత్స పొందితే అంగవైకల్యం రాదని డీఎంహెచో నరేందర్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని శాంతినగర్ అర్బన్ పీహెచ్సీ పరిధిలో సోమవారం కుష్ఠు గుర్తింపు సర్వే ప్రారంభించారు. ముందుగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. కుష్ఠు పోస్టర్లు, అవగాహన పత్రాలను విడుదల చేశారు. ఈ ౖ సందర్భంగా మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు సోమవారం నుంచి 15 రోజుల పాటు సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటికి వచ్చే సిబ్బందికి ప్రజ లు సహకరించాలన్నారు. సర్వే నిమిత్తం జిల్లాలోని 22 పీహెచ్సీ, ఐదు అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో 1002 బృందాలను ఏర్పాటు చేశామని, వీరిని పర్యవేక్షించడానికి 200 మంది సూపర్వైజర్లను నియమించామన్నారు. కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి గజానన్, అర్బన్ పీహెచ్సీ వైద్యులు వినోద్, డీపీఎంవో వామన్ రావు పాల్గొన్నారు.



# సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి





**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**వేసవిలో నష్టాల నియంత్రణపై సమీక్షా**

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

సమ్మర్ యాక్షన్‌ప్లాన్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయా శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి వడగాల్పుల వల్ల వచ్చే నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని, రోజురోజుకి భానుడి ప్రతాపం పెరుగుతున్న సందర్భంగా మానవ, మూగ జీవాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు సరిగ్గా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలన్నారు. వేసవి కాలం మొత్తం అప్రమత్తంగా ఉంటూ, ఆశా కార్యకర్తల నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మధ్యాహ్నం 12.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రజలు ఎవరూ బయటకు రావద్దని తెలిపారు. బయటకు వెళితే గొడుగు, తలపై టోపీ పెట్టుకొని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. మున్సిపల్, పంచాయతీ శాఖల ద్వారా ప్రతి కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాలని, ఉపాధి హామీ పనులకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీ రావ్ పాటిల్, ఆర్డీఓ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో అసాంఘిక
# కార్యకలాపాలను అరికట్టాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- బేల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ
- రికార్డుల నిర్వహణ, పోలీస్ స్టేషన్ పరిశుభ్రత పాటించాలి
- అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి
- సత్నాల ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

అక్రమ రవాణాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం వేలం మండలం కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పరిశీలించిన జిల్లా ఎస్పీ మొదటగా ఎస్సై దివ్యభారతి సిబ్బందితో కలిసి జిల్లా స్వాగతం పలికడం జరిగింది. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఒక మొక్కను నాటడం జరిగింది. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనా పరిశీలించిన కేసులో వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై పక్కాగా దర్యాప్తు జరిపి తగిన న్యాయం త్వరగా చేకూరే విధంగా కృషి చేయాలి. పోలీస్ స్టేషన్ మహారాష్ట్ర తో సరిహద్దు కలిగిన ఉన్నందున అశాంతిని కార్యకలాపాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి. మండల కేంద్రంలో ప్రజలు సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలి. అక్రమంగా రవాణా జరిగే వాటిని పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. పోలీస్ స్టేషన్లో సిబ్బంది ప్రతి ఒక్కరికి అన్ని రకాల విధులను కేటాయిస్తూ నిష్ణాతులను చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు ఓపెన్ చేసి వారిని నిరంతరం పరిశీలిస్తూ ఉండాలి. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కే ఫణిధర్, డి సాయినాథ్, ఎస్సైలు దివ్యభారతి, ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని,
# అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌ని కలిసిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు, అదనపు డిస్ట్రిక్ట్ సెక్షన్స్ జడ్జి డాక్టర్ పి శివరాంప్రసాద్‌లను మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి కలిసారు ఈ సందర్భంగా ఇరువురు అధికారులు చర్చించుకుంటూ న్యాయస్థానాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై చర్చించారు. రానున్న లోక్ అదాలత్ లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా ఇరు వర్గాల వారిని ఒప్పిస్తూ ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు.





విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ప్రభుత్వ ఉద్యోగుల విధులకు
# ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

**ఎండలతో జాగ్రత్త - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఉద్యోగుల విధుల నిర్వహణలో ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం రాత్రికి ఒక ప్రకటనలో తెలిపారు. తానూరు మండలం బోరిగామ గ్రామంలో రెవెన్యూ ఉద్యోగిపై దాడి ఘటన తమ దృష్టికి వచ్చిందని, ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పోలీసు అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎండలు తీవ్రస్థాయిలో ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. వడదెబ్బతో అనారోగ్యానికి గురై ఆస్పత్రులకు వచ్చే రోగులకు మందులు, సైలెన్ బాటిళ్లు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పొనికి వనాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మిని అభినందించారు. తర్వాత జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిళ్లను కలెక్టర్ అధికారులకు అందజేశారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించడంలో భాగంగా స్టీల్ బాటిళ్లు వాడకాన్ని ప్రోత్సహించిన అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా నందించారు. నిర్మల్ జిల్లా ప్లాస్టిక్ రహిత జిల్లా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ విధిగా కృషి చేయాలన్నారు.

## ముధోల్ నియోజకవర్గంలో అభివృద్ధి
# పనులకు రూ.1.12 కోట్లు

**ముథోల్, మార్చి 17 (ప్రభాత సమాచారం)**

ముధోల్ నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.కోటి 12 లక్షల నిధులు మంజూరైనట్లు సోమవారం బైంసా ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ తెలిపారు. ఆయన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేసిన నిధులతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ అభిలాష ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల్లో వసతుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేస్తుందని వెల్లడించారు.

